క్లుప్తంగా

దాతకు సన్మానం



దాతను సన్మానిస్తున్న హెచ్‌ఎం రవి, ఉపాధ్యాయులు

సైదాపురం : మండలంలోని దాడిశెట్టిపల్లి ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సాయం అందించిన మైకామైన్ అధినేత గోగినేని భరత్‌ను మంగళవారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధికి దాతలు ముందుకురావడం అభినందనీయమని పేర్కొన్నారు. హెచ్‌ఎం రవి, ఉపాధ్యాయులు జి వెంకటరత్నం, ప్రసాద్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య లేకుండా చర్యలు



దక్కిలి: మండల సర్వసభ్య సమావేశం నిర్వహిస్తున్న అధికారులు

దక్కిలి : వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో లీలామాధవి ఆదేశించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ గోను రాజశేఖర్ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ ప్రస్తుతం ఎండలు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. గ్రామాల్లో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా జాగ్రత్తగా ఉండాలని ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీల సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా నీటి సమస్య ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. బోర్లకు మరమ్మతులు చేయించాలని, అవసరమైతే కొత్త బోర్లు వేయాలన్నారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ నాగరాజు, వ్యవసాయశాఖ అధికారిణి విజయభారతి, ఎంపీటీసీలు మల్లీశ్వరి, వెంకటరమణమ్మ, కోటి, సొసైటీ అధ్యక్షుడు వేణు నాయుడు, బీ భాస్కర్ నాయుడు, జీ శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

కండలేరులో 7.285 టీఎంసీల నీరు

రాపూరు: కండలేరు జలాశయంలో మంగళవారం నాటికి 7.285 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఈఈ విజయకుమార్‌రెడ్డి తెలిపారు. హెడ్‌రెగ్యులేటర్ నుంచి సత్యసాయిగంగకు 210 క్యూసెక్కులు, పిన్నేరువాగుకు 5, లోలెవల్ కాలువకు 110 క్యూసెక్కుల వంతున నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు.

తాగునీటి ఎద్దడిపై ప్రత్యేక దృష్టి

సైదాపురం : వేసవిలో తాగునీటి సమస్య రాకుండా ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు ఎంపీడీవో సుధాకర్ తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ పెంచలమ్మ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వైస్ ఎంపీపీ తిరకాల భాస్కర్ మాట్లాడుతూ తాగునీటి ఎద్దడి నివారించేందుకు తీసుకుంటున్న చర్యలపై ప్రశ్నించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఇన్‌చార్జి ఏఈ చరణ్ మాట్లాడుతూ తాగునీటి సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి ఆయన అనుమతితో కొత్త బోర్లు వేస్తామన్నారు. ఇప్పటికే బోర్లకు మరమ్మతులు చేయించినట్టు చెప్పారు. ఏపీవో చంద్రయ్య మాట్లాడుతూ ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో నీడను ఏర్పాటుచేయాలని ఆదేశించారు.

కడపలో కళాకారిణుల ప్రదర్శన



కళాకారిణులను సత్కరిస్తున్న వీసీ సుధాకర్

గూడూరు రూరల్ : కడపలోని యోగి వేమన వర్సిటీలో సోమవారం జరిగిన అంతర్జాతీయ నృత్య దినోత్సవంలో గూడూరుకు చెందిన సాయి నృత్య బృంద అకాడమీ కళాకారిణులు చక్కని ప్రదర్శన ఇచ్చారు. వారికి వీసీ చింత సుధాకర్ సర్టిఫికెట్లు అందజేశారు. భారతీయ నృత్య సంస్థాన్ డైరెక్టర్ నటరాజ కృష్ణమూర్తి, కోఆర్డినేటర్లు శ్రీనివాసులు, కరీముల్లాఖాన్ పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో ఎన్‌బీకేఆర్ విద్యార్థి ప్రతిభ



కాంస్య పతకం సాధించిన విద్యార్థి హిమతేజ

కోట : విద్యానగర్ ఎన్‌బీకేఆర్ సైన్స్ అండ్ ఆర్ట్స్ కళాశాల విద్యార్థి వలిపి హిమతేజ దుబాయ్‌లో జరిగిన 21వ అండర్–20 ఇంటర్నేషనల్ అథ్లెటిక్స్ పోటీల్లో పరుగు పందెంలో ఇండియా తరఫున పాల్గొని కాంస్య పతకం సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రామక్రిష్టారెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఊనుగుంటపాళెంకు చెందిన హెడ్‌కానిస్టేబుల్ వలిపి వెంకటేశ్వర్లు కుమారుడు హిమతేజ ఎన్‌బీకేఆర్‌లో ఇంటర్ సెకండియర్ చదువుతున్నాడని తెలిపారు. ఈ క్రమంలో ఇండియా తరఫున అథ్లెటిక్స్‌లో పాల్గొని కాంస్య పతకం సాధించినట్లు తెలిపారు.

వెంకటగిరిలో పెరిగిన ఫ్యాన్ గాలి

వెంకటగిరి నియోజకవర్గంలో ఫ్యాను గాలి జోరుగా వీస్తోంది. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనలతో రాజకీయ సమీకరణలు వేగంగా మారుతున్నాయి. దీనికితోడు వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిపై ఎలాంటి కేసులు, వివాదాలు లేకపోవడంతో ప్రజలు ఆయనను ఆదరిస్తున్నారు. నామినేషన్ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో తరలిరావడమే ఇందుకు నిదర్శనం. సీఎం పర్యటనతో పార్టీ క్యాడర్‌లో మరింత ఊపు వచ్చింది. చేసిన మంచిని వివరిస్తూ, చేయనున్న మంచిని తెలియజేస్తూ గ్రామాల్లో ప్రతి ఇంటికీ వెళుతున్నారు. ప్రజలు కూడా బ్రహ్మరథం పడుతున్నారు. తమ గ్రామానికి వచ్చిన నాయకులకు హారతి పట్టి ఘన

- సీఎం జగన్ పర్యటన అనంతరం మరింత ఊపు
- సంక్షేమ పథకాలే వైఎస్సార్ సీపీకి శ్రీరామ రక్ష
- నేదురుమల్లికి బ్రహ్మరథం పడుతున్న గ్రామీణులు

స్వాగతం పలుకుతున్నారు. – సైదాపురం

వైఎస్సార్‌సీపీ వెంకటగిరి అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిపై ప్రత్యేక అభిమానం ఉందని తన పర్యటనల ద్వారా ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి చాటుకున్నారు. ఆయన 16 నెలల్లోనే ముఖ్యమంత్రి హోదాలో వెంకటగిరికి రెండుసార్లు వచ్చారు. చేనేత కార్మికులకు ఏటా ఇచ్చే నేతన్న నేస్తం 5వ విడత సొమ్మును వెంకటగిరి నుంచే బటన్ నొక్కి విడుదల చేశారు. అలాగే నగర వనం ఏర్పాటుచేసి పట్టణ ప్రజలకు ప్రశాంత, ఆహ్లాదకర వాతావరణాన్ని అందించారు. రెండో దఫా ఎన్నికల ప్రచారంలో భాగంగా మొదటి రోజే రెండో సభ వెంకటగిరిలో నిర్వహించారు. తద్వారా వెంకటగిరి ప్రజలంటే తనకు ఎంతో అభిమానం ఉందని చెప్పకనే చెప్పారు. ఈ సభకు ఎండను సైతం లెక్క చేయకుండా అశేష జనవాహిని తరలివచ్చింది. ప్రజల నుంచి వచ్చిన స్పందనను చూసి పార్టీ క్యాడర్‌లో మరింత ఊపు వచ్చింది. అంతేగాక సీఎం సభ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డికి బాగా కలిసి వచ్చిందని రాజకీయ నిపుణులు చెబుతున్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమని పేర్కొంటున్నారు.



అశేష జనవాహిని మధ్య నామినేషన్ దాఖలు చేయడానికి వెళ్తున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి(ఫైల్)

80 వేల ఇళ్ల సందర్శన

గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి వెంకటగిరి నియోజకవర్గంలోని 80 వేల ఇళ్లను సందర్శించారు. గడిచిన 58 నెలల కాలంలో వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మేలును ప్రజలకు వివరించారు. సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తూ వారికి దగ్గరయ్యారు. జీజీఎంపీ ప్రత్యేక నిధులతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన వెంటనే వెంకటగిరి మున్సిపాలిటీతో పాటు వెంకటగిరి రూరల్, బాలాయపల్లి, డక్కిలి, సైదాపురం, రాపూరు, కలువాయి మండలాల్లో కార్యకర్తలు, నాయకులతో కలిశారు. పార్టీ విజయానికి కృషి చేసేలా చర్యలు తీసుకున్నారు. తాము చేసిన, చేయనున్న పనులను వివరిస్తూ ప్రజలల్లో నమ్మకాన్ని పొందారు. దీంతో ఆయన రోడ్ షోలకు ప్రజల నుంచి అపూర్వ స్పందన లభిస్తోంది.

మచ్చలేని నేతగా..

నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఈ నెల 25వ తేదీన నామినేషన్ దాఖలు చేశారు. తనపై ఒక్క కేసు కూడా లేదని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి, మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కుమారుడైనప్పటికీ ఎక్కడా గర్వం చూపకపోవడం, సౌమ్యుడిగా, వివాద రహితుడిగా పేరు ఉండడంతో ప్రతిపక్షాలు కూడా ఆరోపణలు చేయడానికి వీలు లేకుండా పోయింది.

కీలక నేతల చేరికతో మరింత జోష్

టీడీపీ కీలక నేతలతోపాటు ద్వితీయ స్థాయి నాయకులు పెద్ద సంఖ్యలో నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. ఆశ చూపి టికెట్ ఇవ్వకుండా చివరకు మొండి చేయి చూపడంతో యాదవ సామాజిక వర్గానికి చెందిన బొలిగర్ల మస్తాన్‌యాదవ్ టీడీపీకి గుడ్ బాయ్ చెప్పి వైఎస్సార్ సీపీ తీర్థం పుచ్చుకున్నారు. అలాగే ప్రతి గ్రామం నుంచి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున వైఎస్సార్‌సీపీలో చేరుతున్నారు. తద్వారా వైఎస్సార్ సీపీ శ్రేణుల్లో మరింత జోష్ పెరిగింది.



వెంకటగిరి సభలో నేదురుమల్లిని ప్రజలకు పరిచయం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి (ఫైల్)

కలువాయిలో 11 మంది వలంటీర్ల రాజీనామా

కలువాయి: మండలంలో 11 మంది వలంటీర్లు మంగళవారం రాజీనామా చేశారు. వారు తమ రాజీనామా పత్రాలను ఎంపీడీవో ప్రభాకర్‌కు అందజేశారు. చీపినాపి సచివాలయం పరిధిలో ఐదుగురు, పర్లకొండ, కలువాయి 1, కలువాయి 2 సచివాలయాల పరిధిలో ఇద్దరు చొప్పున రాజీనామా చేసినట్టు ఎంపీడీవో పేర్కొన్నారు. మండలంలో ఇప్పటి వరకు 83 మంది వలంటీర్లు రాజీనామా చేశారు.

ఫ్యానుతోనే చల్లని పాలన



చిల్లకూరులో ప్రచారం చేస్తున్న నాయకులు

చిల్లకూరు : వైఎస్సార్ సీపీతోనే చల్లని, సంక్షేమ పాలన సాధ్యమని నాయకులు కొట్టు అశోక్, రమేష్, అనురాధ, మల్లి, శ్రీనివాసులు, కమృద్దీన్, అనుదీప్ తెలిపారు. వారు మంగళవారం చిల్లకూరులో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన మంచి పనులను వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు.

2న పీవోలు, ఏపీవోలకు ఒక రోజు శిక్షణ

చిల్లకూరు : ఎన్నికల పీవోలు, ఏపీవోలకు మే 2వ తేదీన సూళ్లూరుపేట, నగరి, చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, గూడూరు నియోజకవర్గాల్లో ఒక్క రోజు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ లక్ష్మీదేవి తెలిపారు. మండలంలో 155 మంది ఉపాధ్యాయులను పీవోలు, ఏపీవోలుగా నియమించినట్టు తెలిపారు. వారికి వీఆర్వోల ద్వారా నియామక ఉత్తర్వులు అందజేస్తామన్నారు. వారు తమకు కేటాయించిన ప్రదేశంలో నిర్వహించే శిక్షణ తరగతులకు తప్పక హాజరుకావాలని సూచించారు.

మేలును గుర్తించి ఎన్నికల్లో ఓటు వేయండి

గూడూరు రూరల్ : సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ద్వారా మీకు జరిగిన మంచిని గుర్తించి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని వైఎస్సార్ సీపీ గూడూరు ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్ తనయుడు డాక్టర్ మేరిగ రేవంత్ చక్రవర్తి తెలిపారు. ఆయన మంగళవారం గూడూరు రెండో పట్టణం 27వ వార్డులో ప్రచారం చేశారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలుచేసిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. ఆయన మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్‌రెడ్డి విద్య, వైద్యా రంగాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారని తెలిపారు. రాష్ట్రంలో 17 మెడికల్ కాలేజీలు ఏర్పా టు చేశారని గుర్తు చేశారు. అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ మాట్లాడుతూ చేయగలిగిన హామీలనే జగనన్న మేనిఫెస్టోలో పొందుపరిచినట్లు చెప్పారు. చంద్రబాబు ఓట్ల కోసం అలివిగాని హామీలు ఇస్తున్నాడని ఆరోపించారు. 2019 నుంచి 2024 వరకు వైఎస్సార్ సీపీ పరిపాలనను చూసి మళ్లీ ఆశీర్వదించాలని కోరారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గూడూరు ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు మేరిగ మురళీధర్, గురుమూర్తిని గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు బొమ్మిడి శ్రీనివాసులు, జేసీఎస్ ఇన్‌చార్జ్ చేవూరు విజయమోహన్‌రెడ్డి, బత్తిని విజయకుమార్, నాశిన నాగులు, మాజీ కౌన్సిలర్లు చోళవరం గిరిబాబు, కృష్ణ ప్రసాద్‌రెడ్డి, వార్డు ఇన్‌చార్జ్‌లు బాలిబోయిన రమేష్, సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నరసయ్య, అన్నం మురళీ, రాఘవరెడ్డి, నారాయణరెడ్డి, అల్తాఫ్, అజీజ్‌ఖాన్, జహీర్, సుభాన్, కోదండరామయ్య, ధన శేఖర్, జనార్దన్‌రెడ్డి, మండి శ్రీనివాసులురెడ్డి, శ్రీకిరెడ్డి శశిధర్‌రెడ్డి, బాబు, రఫీ, విజయ్, పూర్ణచంద్ర, సుప్రియ పాల్గొన్నారు.



27వ వార్డులో ప్రచారం చేస్తున్న మేరిగ రేవంత్ చక్రవర్తి

కారును ఢీకొన్న ఆటో

చిల్లకూరు : మండలంలోని జాతీయ రహదారిపై వరగలి క్రాస్ రోడ్డు సమీపంలో మంగళవారం కారును ఆటో ఢీకొంది. దీంతో నలుగురు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు.. ఆటో ప్రయాణికులతో కోట నుంచి గూడూరు వెళుతోంది. వరగలి క్రాస్ రోడ్డు సమీపంలో నాయుడుపేట నుంచి నెల్లూరుకు వెళుతున్న కారును ఢీకొని బోల్తా పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు గాయపడ్డారు. వారిని కారు డ్రైవర్ గూడూరులోని ప్రయివేటు ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాడు. నట్లు తెలిపారు. ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

పోలీసుల కవాతు



గ్రామాల్లో కవాతు చేస్తున్న పోలీసులు

సైదాపురం : ప్రశాంత వాతారణంలో ఎన్నికలు జరిగేందుకు ప్రజలు సహకరించాలని ఎస్‌ఐ డీఎస్ విజయ్‌కుమార్ కోరారు. ఆయన మంగళవారం కేంద్ర బలగాలతో చీకవోలు, మర్లపూడి, సైదాపురం, ఊటుకూరు గ్రామాల్లో కవాతు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎవరైనా గొడవలకు పాల్పడితే కేసులునమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

ఎన్నికల్లో ఓటును అమ్ముకోవద్దు

గూడూరు రూరల్ : మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును అమ్ముకోవద్దని, మంచి నాయకుడిని ఎన్నుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం గూడూరులోని టవర్‌క్లాక్ సెంటర్ వద్ద ఓటు అమ్ముకోవద్దంటూ జైభారత్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసియోధ లోకనాథ్, నాయకులు శ్యాంసుందర్, నాగరాజు, ఉమా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే పేదలకు మేలు

దక్కిలి: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలోనే పేదలకు మేలు జరిగిందని ఆ పార్టీ మండల కన్వీనర్ పి.జగన్‌మోహన్‌రెడ్డి, జేసీఎస్ మండల ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి, ఎంపీపీ జి.రాజశేఖర్ తెలిపారు. వారు మంగళవారం వెలికల్లులో ప్రచా రం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధిని పనులను వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్ సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కె.మధురెడ్డి, ఎం.వెంకటయ్య, పి.విష్ణువర్ధన్‌రెడ్డి, నాగభూషణం రెడ్డి, వెంకటరెడ్డి, పి.శ్రీనివాసులురెడ్డి, మురళీ, శ్రీధర్, రమణయ్య, మీరయ్య, చలపతి, మహేష్, నరసింహులు, గురవారెడ్డి, పెంచలయ్య, ఎం నారాయణరెడ్డి, చిరంజీవి, రమేష్‌రెడ్డి, డీపీ యాదవ్, ఎం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



దక్కిలి: వెలికల్లులో ప్రచారం చేస్తున్న నాయకులు

ప్రభుత్వ మార్గదర్శకాల మేరకే పింఛన్ల పంపిణీ

కలువాయి: ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం మండలంలో బుధవారం నుంచి పింఛన్లు పంపిణీ చేస్తామని ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు. మండలంలో బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ అయి ఉన్న లబ్ధిదారులు 4,961 మంది ఉన్నారని తెలిపారు. వారి అకౌంట్లకు బుధవారం డీబీటీ ద్వారా రూ.1,48,83,000 జమ అవుతుందన్నారు. 1,359 మందికి రూ.46,02,500లను సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారులు సచివాలయాల వద్దకు రాకుండా గ్రామాల్లో ఆటో ద్వారా ప్రచారం చేస్తామని, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది వారి ఇళ్ల వద్దకు సమాచారం చేరవేయాలన్నారు. మే 1 శెలవు కావడంతో ఆయా గ్రామాల్లో బ్యాంక్ బిజినెస్ కస్సల్టెంట్ ద్వారా లబ్ధిదారులు డ్రా చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు.

వైఎస్సార్ సీపీ నాయకుల ముమ్మర ప్రచారం



ప్రచారం చేస్తున్న నేదురుమల్లి రాజ్యలక్ష్మి

కోట : వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు నల్లపరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నల్లపరెడ్డి వినోద్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు మంగళవారం కోటలో ముమ్మరంగా ప్రచారం చేశారు. ఆకుతోటవీధి, గాంధీబొమ్మ సెంటర్, బజారువీధిలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. జగనన్న వల్ల ప్రతి కుటుంబానికీ మేలు జరిగిందని, మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా మేరిగ మురళీధర్‌ను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటరమణమ్మ, ఎంపీటీసీ మొబీన్, ఇస్మాయిల్, అన్వర్ పాల్గొన్నారు.

నేదురుమల్లి రాజ్యలక్ష్మి విస్తృత ప్రచారం

బాలాయపల్లి(సైదాపురం) : వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, తన బిడ్డ నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని మాజీ మంత్రి నేదురుమల్లి రాజ్యలక్ష్మి కోరారు. ఆమె మంగళవారం బాలాయపల్లి మండలం కొత్తపాళెం, పాకపూడి, మన్నూరుమిట్ట గ్రామాల్లో ప్రచారం చేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం చేసిన మంచిని గుర్తించి ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.



కోటలో ప్రచారం చేస్తున్న నల్లపరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, వినోద్‌కుమార్‌రెడ్డి

కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ వెందోటి మధుసూదన్‌రెడ్డి, మండల కన్వీనర్ వెందోటి కార్తీక్‌రెడ్డి, మల్లెల వెంకటేశ్వర్లునాయుడు, గోపాల్‌యాదవ్, రామ్మూర్తి యాదవ్, నరేంద్ర యాదవ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే వైఎస్సార్‌సీపీ ధ్యేయం

వెంకటగిరి రూరల్ : పేదల సంక్షేమమే వైఎస్సార్ సీపీ ధ్యేయమని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం బాలసముద్రం, చింతగుంట, గుండ్ల సముద్ర, విశ్వనాథపురం గ్రామాల్లో ప్రచారం చేశారు. ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమం కోసం అనేక పథకాలు అమలుచేసినట్టు గుర్తు చేశారు. ప్రస్తుత మేనిఫెస్టోలోనూ అనేక పథకాలు ఉన్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వెంకటగిరి ఎమ్మెల్యే, తిరుపతి ఎంపీ అభ్యర్థులు నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, గురుమూర్తిని గెలిపించాలని కోరారు. జేసీఎస్ కన్వీనర్ ఎం వెంకటేశ్వర్లు, సర్పంచ్ కాలే చెంచు ప్రసన్నకుమార్, నేతలు సదారెడ్డి, నరసింహులు, చెంచయ్య, రమణారెడ్డి, వెంకటేశ్వర్లు, కోటి, శ్రీనివాసులు, హరిరెడ్డి పాల్గొన్నారు.



వెంకటగిరి రూరల్ : ప్రచారం చేస్తున్న కాల్తిరెడ్డి శ్రీనివాసులురెడ్డి

జగనన్న హయాంలోనే సంక్షేమ పాలన

కలువాయి: జెడ్పీటీసీ అనీల్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ నాయకులు మంగళవారం ఉయ్యాలపల్లి సచివాలయం పరిధిలోని కోటూరుపల్లి, ఎర్రబల్లి గ్రామాల్లో ప్రచారం చేశారు. ప్రభుత్వం చేసిన అభివృద్ధి, అమలు చేయనున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి తిరుపతి ఎంపీ, వెంటగిరి ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఎంపీపీ ఆర్.లక్ష్మీదేవి, వైస్ ఎంపీపీ దుంపా రమాదేవి, పార్టీ మండల కన్వీనర్ ఎంవీ కృష్టారెడ్డి, ఎంపీటీసీ పామర్తి చెంచమ్మ, సర్పంచ్ పుల్లే పరదేశి, నాయకులు గాలం కృష్ణయ్య, ఎస్.బాబునాయుడు, జి. వెంకటేశ్వర్లు,చాంద్‌బాషాతదితరులు పాల్గొన్నారు.



కలువాయి: కోటూరుపల్లిలో ప్రచారం చేస్తున్న నాయకులు

రాపూరులో..

రాపూరు: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే పేదలకు మేలు జరుగుతుందని తిరుపతి పార్లమెంట్ మైనార్టీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్‌బాషా, ఏటూరి మురళీమోహన్‌రెడ్డి తెలిపారు. వారు మంగళవారం రాపూరులో ప్రచారం చేశారు. సీఎం జగన్‌మోహన్ రెడ్డి పారదర్శకంగా పథకాలు అందించినట్టు చెప్పారు. ప్రతి కుటుంబమూ ఆర్థికంగా ఎదగాలంటే మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. నాయకులు పిచ్చిరెడ్డి, వెంకటసుబ్బయ్య, ఆరీఫా, చిన్న మస్తాన్, బాబు పాల్గొన్నారు.

సైదాపురంలో..

సైదాపురం: సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను మళ్లీ సీఎం చేయాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మన్నారపు రవికుమార్ యాదవ్, మాజీ సర్పంచ్ బండి వెంకటేశ్వర్లురెడ్డి కోరారు. వారు మంగళవారం మొలకలపూండ్లలో ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ తిరుపతి ఎంపీ, వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థులు గురుమూర్తి, నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కూకటి వెంకటేశ్వర్లు, అడసపల్లి మల్లీశ్వరనాయుడు, బాబునాయుడు, కూకటి శ్రీనివాసులు, నంబూరు శ్రీనివాసులునాయుడు, పచ్చికాయల వెంకటేశ్వర్లు, కూకటి రమణయ్య, సరుపూరు పుల్లయ్య, శానంపూడి మునిరత్నం, అడుసుమల్లి శ్యాంబాబు, పల్లిపాక వెంకటేశ్వర్లు, కొంగి బాలకృష్ణయ్య, పల్లెపు వేమయ్య, కొంగి చంద్ర, పాలెపు రమణయ్య, శానంపూడి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



రాపూరులో ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు



సైదాపురం: ప్రచారం చేస్తున్న నాయకులు

గోశాల, నక్షత్ర వనం తనిఖీ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం గోశాల, నక్షత్ర వనాన్ని ఈవో ఎస్వీ నాగేశ్వరరావు మంగళవారం తనిఖీ చేశారు. వేసవి నేపథ్యంలో పక్షుల దాహార్తిని తీర్చేందుకు మట్టి మూకలు ఏర్పాటు చేసి నీటిని నింపారు. అనంతరం కైలాస సదనం, గంగా సదనం అతిథి గృహాలను పరిశీలించారు. భక్తులను అడిగి వసతుల, వసతి వివరాలను తెలుసుకున్నారు. మెరుగైన సౌకర్యాలు అందించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఆలయ అధికారులు మల్లికార్జునప్రసాద్, నూకరత్నం, శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.



పక్షుల కోసం నీటి మూకలను ఏర్పాటు చేస్తున్న ఈవో

క్లుప్తంగా

నేటి నుంచి ప్రచారం

సూళ్లూరుపేట రూరల్ : మండలంలోని కోటపోలూరు, సామంతమల్లాం, ఆబాక పంచాయతీలో ముమ్మరంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య పాల్గొంటారన్నారు. కోటపోలూరు తుపాను భవనాల నుంచి సాయంత్రం 4 గంటలకు ప్రచారం ప్రారంభమవుతుందని నాయకులు, పార్టీ కర్యకర్తలు ప్రచారంలో పాల్గొని విజయవంతం చేయాలని సూచించారు.

పింఛన్ కోసం సచివాలయాలకు రావద్దు

నాయుడుపేటటౌన్ : పింఛన్ల కోసం ఎవరు వార్డు, గ్రామ సచివాలయల వద్దకు రావద్దని మున్సిపల్ కమిషనర్ జనార్దన్ రెడ్డి, ఎంపీడీవో ఏ ప్రేమ్‌రాజ్ కుమార్ మంగళవారం తెలిపారు. ఆధార్ కార్డుతో అనుసంధానం అయిన ఖాతాలకు ఒకటో తేదీ నుంచి జమ చేయనున్నట్లు వివరించారు. నడవలేని పరిస్థితిలో ఉన్న వాళ్లకు, దివ్యాంగులకు మాత్రమే ఇళ్ల వద్దకే పింఛన్ 5వ తేదీలోపు అందిస్తామని వివరించారు. మున్సిపాలిటీ పరిధిలోని 13 సచివాలయాల్లో 4200 మందికి పైగా ఉన్న పింఛన్‌దారుల్లో 945 మందికి ఇంటి వద్దకే వచ్చి ఇవ్వనున్నట్లు చెప్పారు. మిగిలిన వారికి బ్యాంకు ఖాతాలో జమ చేస్తామన్నారు. నాయుడుపేట మండల పరిధిలోని 4010 మందికి బ్యాంకు ఖాతాల్లో, మిగిలిన 1101 మందికి ఇళ్ల వద్దనే పింఛన్ అందజేస్తామన్నారు. ఈ విషయాన్ని పింఛన్‌దారులు గుర్తించి ఎవరూ కార్యాలయాల వద్దకు రావద్దని అధికారులు సూచనలు చేశారు.

దువ్వూరు పరామర్శ



మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న దువ్వూరు, నాయకులు

దొరవారిసత్రం : మండలంలోని పూలతోట గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ నాయకులు వంకాలపాటి బలరామనాయుడు అనారోగ్యంతో మృతి చెందాడు. సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, పలువురు నాయకులు మంగళవారం ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. సంతాపం తెలిపిన వారిలో పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పింఛన్ల పంపిణీ

కలువాయి: ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల ప్రకారం మండలంలో బుధవారం నుంచి పింఛన్లు పంపిణీ చేస్తామని ఎంపీడీవో ప్రభాకర్ తెలిపారు. మండలంలో బ్యాంకు ఖాతాలకు ఆధార్ లింక్ అయి ఉన్న లబ్ధిదారులు 4,961 మంది ఉన్నారని తెలిపారు. వారి అకౌంట్లకు బుధవారం డీబీటీ ద్వారా రూ.1,48,83,000 జమ అవుతుందన్నారు. 1,359 మందికి రూ.46,02,500లను సచివాలయ సిబ్బంది ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తారని పేర్కొన్నారు. లబ్ధిదారులు సచివాలయాల వద్దకు రాకుండా గ్రామాల్లో ఆటో ద్వారా ప్రచారం చేస్తామని, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది వారి ఇళ్ల వద్దకు సమాచారం చేరవేయాలన్నారు. మే 1 శెలవు కావడంతో ఆయా గ్రామాల్లో బ్యాంక్ బిజినెస్ కరస్పాండెంట్ ద్వారా లబ్ధిదారులు డ్రా చేసుకునే విధంగా చర్యలు తీసుకున్నట్టు వెల్లడించారు.

కారును ఢీకొన్న ఆటో

చిల్లకూరు : మండలంలోని జాతీయ రహదారిపై వరగలి క్రాస్ రోడ్డు సమీపంలో మంగళవారం కారును ఆటో ఢీకొంది. దీంతో నలుగురు గాయపడ్డారు. స్థానికుల కథనం మేరకు.. ఆటో ప్రయాణికులతో కోట నుంచి గూడూరు వెళుతోంది. వరగలి క్రాస్ రోడ్డు సమీపంలో నాయుడుపేట నుంచి నెల్లూరుకు వెళుతున్న కారును ఢీకొని బోల్తా పడింది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న నలుగురు గాయపడ్డారు. వారిని కారు డ్రైవర్ గూడూరులోని ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స చేయించాడు. నట్లు తెలిపారు. ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

శిక్షణకు హాజరుకావాలి

చిల్లకూరు : ఎన్నికల విధుల్లో భాగంగా పీవోలు, ఏపీవోలుగా నియామక ఉత్తర్వులు అందుకున్న ఉపాధ్యాయులు తమకు కేటాయించిన ప్రదేశంలో నిర్వహించే శిక్షణ తరగతులకు తప్పక హాజరుకావాలని తహసీల్దార్ లక్ష్మీదేవి సూచించారు. ఆమె మంగళవారం మాట్లాడుతూ మండలంలో 155 మంది ఉపాధ్యాయులను పీవోలు, ఏపీవోలుగా నియమించినట్లు తెలిపారు. వారికి వీఆర్వోల ద్వారా నియామక ఉత్తర్వులు అందజేస్తామన్నారు. అనంతరం శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆర్డర్ కాపీలను అందుకున్న తరువాత మే 2వ తేదీన సూళ్లూరుపేట, నగరి, చంద్రగిరి, తిరుపతి, శ్రీకాళహస్తి, గూడూరు నియోజకవర్గాల్లోని శిక్షణా కేంద్రాల్లో జరిగే ఒక్క రోజు శిక్షణా తరగతులకు తప్పక హాజరు కావాలని కోరారు.

గోశాల, నక్షత్ర వనం తనిఖీ

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి దేవస్థానం గోశాల, నక్షత్ర వనాన్ని ఈవోఎస్వీ నాగేశ్వరరావు మంగళవారం తనిఖీ చేశారు. వేసవి నేపథ్యంలో పక్షుల దాహార్తిని తీర్చేందుకు మట్టిమూకలు ఏర్పాటు చేసి నీటిని నింపారు. అనంతరం కైలాస సదనం, గంగాసదనం అతిథి గృహాలను తనిఖీ చేశారు.

ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే కిలివేటి



ఆనేపూడిలో ప్రచారం చేస్తున్న దువ్వూరు, నాయకులు



ఓజిలిలో ప్రచారం చేస్తున్న ముమ్మడి సుబ్బరావుయాదవ్



కిలివేటిని గజమాలతో సత్కరిస్తున్న రామాపురం జాలర్లు



జగనన్నతోనే పేదల కలలన్నీ సాకారం

- వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య
- మత్స్యకార గ్రామాల్లో అడుగడుగునా అపూర్వ ఆదరణ



తడ: ఎన్నికల ప్రచారంలో భాగంగా చిన్నారిని ఎత్తుకున్న ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య

తడ: జగనన్న మళ్లీ వస్తే, పేదలు కన్న కలలన్నీ నిజమవుతాయని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య తెలిపారు. ఆయన తమిళనాడు సరిహద్దుల్లోని ఏడు పంచాయతీల్లో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రామాపురం, పెరియవట్టు, బీవీపాళెం, కారూరు, పూడి, తడ, తడ కండ్రిగ పంచాయతీల్లో ప్రచార రథంపై నుంచి ప్రచారం నిర్వహించారు. మత్స్యకార గ్రామాల్లో ప్రజలు ఎమ్మెల్యేకి గజమాలలతో స్వాగతం పలికి ఘనంగా సత్కరించారు. కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ ఇక్కడ లభిస్తున్న అపూర్వ ఆదరణ చూస్తే సంక్షేమ పథకాలకు పుట్టిల్లు లాంటి తమిళనాడుకు సైతం అందని రీతిలో ప్రజలకు జగనన్న పథకాలు అందించినందుకు మరోసారి పట్టం కట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారని అర్థమవుతోందన్నారు. మత్స్యకారుల అభ్యున్నతికి ముఖ్యంగా తడ మండలంలోని పులికాట్ జాలర్లకు సీఎం వైఎస్ జగన్ చేసిన మేలు మరువలేనిదని గుర్తుచేశారు. మత్స్యకార భరోసా తమిళనాడులో సైతం లేనివిధంగా నాలుగు వేల నుంచి ఏకంగా పదివేలకు పెంచిన ఘనత జగనన్నకే దక్కుతుందని అన్నారు. వృద్ధాప్య పింఛను వయసును మత్స్యకారులకు 65 నుంచి 50 ఏళ్లకే తగ్గించడం జగనన్న ఔదార్యానికి నిదర్శనమన్నారు. పులికాట్ ముఖ ద్వారం పూడికతీత పనులకు టీడీపీ ప్రభుత్వం చివరి దశలో తూతూ మంత్రంగా రూ.48 కోట్లు మంజూరు చేస్తున్నట్లు ఓ ప్రకటన మాత్రమే చేస్తే, జగనన్న ప్రభుత్వంలో దానిని రూ.128 కోట్లకు పెంచి కేంద్ర ప్రభుత్వ అనుమతులు కూడా జారీ చేసినట్లు వివరించారు. ఎన్నికలు ముగిశాక టెండర్లు పిలిచి పనులు మొదలు పెడతామని హామీ ఇచ్చారు. జగనన్న అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మీ ఇంటికి రావాలంటే ప్రతి ఒక్కరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా గురుమూర్తిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు కే ఆర్ముగం, కే రఘురెడ్డి, గండవరం సురేష్‌రెడ్డి, జెడ్పీటీసీ ఇందుమతి కార్తిక్, ఎం వెంకట కృష్ణారెడ్డి, ఆర్కే సుందర్‌రెడ్డి, టీ కోదండం, ముత్తు సెంథిల్ కుమార్, వాసుమొదలియార్, ప్రకాష్, రాధాకృష్ణన్, సుధాకరన్, జీ రత్నం, మురుగన్‌రెడ్డి, నాగరాజారెడ్డి, ఉచ్చూరు మునుస్వామి రెడ్డి, పరమశివంరెడ్డి, జయప్రద, శశికుమార్, ప్రభాకర్‌రెడ్డి, జయకుమార్‌రెడ్డి, కుమార్, రఘు, రవిరెడ్డి, రమేష్‌రెడ్డి, యువరాజ్, ఎం మునీష్‌రెడ్డి, చిల్లకూరు మునిరత్నంరెడ్డి, శివకుమార్, తిరుమలై రెడ్డి, రమేష్‌రెడ్డి, శ్రీనివాసులు, దొరరెడ్డి, మహేష్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో పేదరికం దూరం

ఓజిలి: చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా సంక్షేమ పథకాలు అందజేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదరికాన్ని దూరం చేస్తున్నారని సర్పంచ్ అద్దూరు గోవిందయ్య, వైఎస్సార్‌సీపీ సీనియర్ నేత ముమ్మడి సుబ్బారావుయాదవ్ అన్నారు. వారు ఓజిలి గ్రామంలోని బీసీ, ఎస్సీ కాలనీల్లో మంగళవారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. మన కుటుంబాల్లో పేదరికాన్ని దూరం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అని తెలిపారు. ఓటర్లందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి జగనన్నను మళ్లీ సీఎం చేసుకుందామని పిలుపునిచ్చారు. ప్రచారంలో ఎంపీటీసీ బండి నవీన్, నాయకులు ముమ్మడి జయరామయ్య, అందలమాల శ్రీనివాసులు, దయాకర్, వెంకటేశ్వర్లు, దాసరి సాయి, ఓజిలి సుబ్రమణ్యం, చంద్ర, పండ్లూరు వేణు తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా నీరాజనం

దొరవారిసత్రం : రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను కొనసాగించేలా వైఎస్సార్‌సీపీ మేనిఫెస్టో రూపుదిద్దుకుందని సూళ్లూరుపేట చెంగాళ్లమ్మ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి అన్నారు. మంగళవారం ఆనేపూడి, కల్లూరు, కల్లూరుకండ్రిగ, పోలిరెడ్డిపాళెం, అక్కరపాక, సూరపుఅగ్రహారం, గొల్లపాళెం, ముత్రాసపాళెం గ్రామాల్లో స్థానిక మండల కన్వీనర్ ఈశ్వరవాక శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో వారికి నీరాజనం పట్టారు. ఫ్యాన్ గుర్తులపై రెండు ఈవీఎంల్లో రెండు సార్లు బటన్ నొక్కి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచారంలో జెడ్పీటీసీ రమేష్, బీసీ, ఎస్సీ సెల్ అధ్యక్షులు హరి, పురుషోత్తం, మండల నాయకులు మునస్వామినాయుడు, ప్రభాకర్‌రెడ్డి, పురుషోత్తం, రమేష్, వెంటకరమణారెడ్డి, శీనురెడ్డి, భాస్కర్‌రెడ్డి, గోపిరెడ్డి, సురేష్‌రెడ్డి, రమణారెడ్డి, బాబురెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

దువ్వూరు హామీ

కల్లూరు గ్రామంలో ఎన్నికల ప్రచారం చేస్తున్న సమయంలో గ్రామానికి చెందిన దివ్యాంగుడు తాడిపోయిన కొండయ్య ఎంతో బాధతో తన ట్రైసైకిల్ మరమ్మతులకు గురికావడంతో నానాఅగచాట్లు పడుతున్నట్లు వాపోయాడు. దీంతో ఆయన చలించిపోయి తన సొంత నిధులతో కొత్త ట్రైసైకిల్ కొనుగోలు చేసి అతిత్వరలో ఇస్తానని దువ్వూరు హామీఇచ్చారు.

నియోజకవర్గంలో ప్రచార హోరు

సూళ్లూరుపేట : నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో, సూళ్లూరుపేట, నాయుడుపేట పట్టణాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారాన్ని హోరెత్తిస్తున్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య, ఆయన కుమార్తె సౌజన్య, పెళ్లకూరు మండలంలో ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, దొరవారిసత్రం మండలంలో చెంగాళమ్మ ఆలయ మాజీ చైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, నాయుడుపేట పట్టణంలోని కట్టా సుధాకర్‌రెడ్డి, కామిరెడ్డి రాజారెడ్డి, తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, తంబిరెడ్డి సుబ్రమణ్యం రెడ్డి, సూళ్లూరుపేట పట్టణంలో మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్‌రెడ్డి, ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి, పట్టణపార్టీ అధ్యక్షులు, కళత్తూరు శేఖర్‌రెడ్డి, నాగేశ్వరాలయం చైర్మన్ చెన్నారెడ్డి సుబ్రమణ్యంస్వామిరెడ్డిలతో పాటు మండల నాయకులు, గ్రామస్థాయి నాయకులు ఎవరికి వారు కరపత్రాలు చేతబట్టుకుని ప్రచారం చేస్తున్నారు.



తడ మండలంలో ప్రచారం చేస్తున్న అభ్యర్థి కిలివేటి సంజీవయ్య

షార్ లేబర్ కాలనీల్లో ముమ్మర ప్రచారం

సూళ్లూరుపేట మండలంలోని శ్రీహరికోట పరిధిలోని చెంగల్‌పాళెం లేబర్ కాలనీ, శబరిగిరిజన కాలనీ, కీపాకం లేబర్ కాలనీల్లో మండలపార్టీ అధ్యక్షులు అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. షార్ కాలనీల్లోని ఇంటింటికి వెళ్లి కరపత్రాలను అందజేసి ఫ్యాను గుర్తుకు ఓటేయాలని కోరుతున్నారు.

వైఎస్సార్ సీపీకి అండగా నిలవండి

నాయుడుపేటటౌన్: బడుగు, బలహీన వర్గాలతో పాటు అందరి సంక్షేమం కోసం నిరంతరం పరితపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలిచి ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. మంగళవారం సాయంత్రం మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, కిలివేటి సంజీవయ్య కుమార్తె డాక్టర్ కిలివేటి దివిజ, స్థానిక కౌన్సిలర్ చిందేటి విజయమ్మ, బీసీ నాయకులు వెంకటేశ్వర్లు, ఆబోతుల బాబు, కడురు సుధాకర్, ఆల్తాఫ్, ఆవుల లోకేష్ తదితర నాయకులతో కలసి 13 వార్డు పరిధిలో ముమ్మరంగా ప్రచారం చేశారు. ముందుగా వరసిద్ధి వినాయక స్వామి ఆలయంలో పూజలు చేశారు. స్థానికులు వారికి శాలువలుకప్పి గజమాలలతో సత్కరించి స్వాగతం పలికారు. తామంతా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకు అండగా ఉంటామని, ఫ్యాను గుర్తుకు ఓటేస్తామంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బైనా మల్లికార్జున రెడ్డి, కటకం జయరామయ్య, పేర్నాటి రాహుల్, పాపాడి చంద్రా రెడ్డి, అన్నమేటి చంద్రారెడ్డి, మహిళ కౌన్సిలర్ రాయపు సరితా, పార్టీ యువజన విభాగ పట్టణ అధ్యక్షులు పాలేటి నాగార్జున, గంధవల్లి సిద్ధయ్య, ఆబోతుల బాబు, తన్నమాల రమణయ్య, షేక్ షబ్బీర్, కేఎంపీ కళాచంద్ర, పేట చంద్రారెడ్డి కే భవాన్, రాయపు శేఖర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.







కల్లూరుకండ్రిగలో మహిళల సమస్యలు తెలుసుకుంటున్న దువ్వూరు, కల్లూరులో దివ్యాంగుడితో మాట్లాడుతున్న దువ్వూరు, నాయుడుపేటలో చైర్ పర్సన్ దీపిక, కిలివేటి కుమార్తె దివిజకు స్వాగతం పలుకుతున్న స్థానికులు, ప్రచారం చేస్తున్న కిలివేటి దివిజ

ఈవీఎంలోనూ మొదటి స్థానం ఫ్యానుదే



ఈవీఎంలపై మొదటి స్థానంలో ఉన్న ఎంపీ అభ్యర్థి మద్దిల గురుమూర్తి పేరు, గుర్తు



ఈవీఎంలపై మొదటి స్థానంలో ఉన్న ఎమ్మెల్యే అభ్యర్థి కిలివేటి సంజీవయ్య పేరు, గుర్తు

సూళ్లూరుపేట : తిరుపతి పార్లమెంట్, సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గానికి సంబంధించి ఈవీఎంలపై మొదటిపేర్లు వైఎస్సార్‌సీపీ అభ్యర్థులకే రావడంతో ఫ్యాను గుర్తు మొదటి స్థానం దక్కించుకుంది. తిరుపతి పార్లమెంట్ అభ్యర్థి మద్దిల గురుమూర్తి పేరు పార్లమెంట్ ఎన్నికల ఈవీఎంలపై మొదటి పేరు రావడం, సూళ్లూరుపేట అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి కిలివేటి సంజీవయ్య పేరు వరుస క్రమంలో మొదటిపేరు రావడం శుభసూచకంగా భావిస్తున్నారు. రెండు ఈవీఎంలలో తొలుత ఫ్యాన్ గుర్తు వుండడంతో ఓటు వేయడానికి వెళ్లే ఓటరుకి గుర్తు పట్టడం సులభమవుతుందని, ఇదే గెలుపు మంత్రం అంటున్నారు. అంటే వైఎస్సార్‌సీపీ నెంబర్‌వన్ స్థానంలో వుండడం కాకుండా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కూడా దేశంలోనే నెంబర్ వన్ స్థానంలో వుండడం, దీనికి తోడు పార్లమెంట్, అసెంబ్లీ అభ్యర్థులు కూడా ఈవీఎంలపై నెంబర్‌వన్‌లో వుండడంతో పార్టీకి కలిసొచ్చిన అంశంగా పార్టీ నేతలు భావిస్తున్నారు. సూళ్లూరుపేట నియోజకవర్గం నుంచి ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా కిలివేటి సంజీవయ్య, రెండోసారి తిరుపతి ఎంపీగా మద్దిల గురుమూర్తి ఎంపీగా పోటీ చేస్తున్నారు.

టీడీపీ బూటకపు హామీలను నమ్మేవారెవరు?



పూడేరు పంచాయతీలో ప్రచారం చేస్తున్న ఎంపీపీ ధనలక్ష్మి

నాయుడుపేటటౌన్: ఎన్నికల సమయంలో మళ్లీ ప్రజలను దగా చేసేందుకు టీడీపీ బూటకపు హామీలతో వస్తున్నారని ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని ఈ ఎన్నికల్లో వారికి సరైన గుణపాఠం చెబుతారని ఎంపీపీ ధనలక్ష్మి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఒట్టురు కిషోర్ యాదవ్ అన్నారు. మండల పరిధిలోని పూడేరు గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ పులి శాంతమ్మ, వైఎస్సార్ సీపీ నాయకులు బాలు, వెంకటేశ్వర్లు తదితరులతో కలసి మంగళవారం సాయంత్రం ప్రచారం చేశారు. ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలనంటూ కరపత్రాలను అందించారు. పంచాయతీ పరిధిలోని పలు గ్రామాల్లో ఎంపీపీతో పాటు నాయకులు ఇంటింటా వెళ్లి టీడీపీ ప్రజా వ్యతిరేక విధానాలను వివరిస్తూ ముమ్మరంగా ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీసర్పంచ్ బత్తల భూపయ్య, వైఎస్సార్ సీపీ నాయకులు దొరస్వామి, ఆదిశేషు, చంద్రబాబు, రాజా పాల్గొన్నారు.

సంజీవయ్యకు ట్రిపుల్ ధమాకా అందిస్తాం



మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

పెళ్లకూరు: సార్వత్రిక ఎన్నికల్లో సూళ్లూరుపేట శాసనసభ స్థానానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున బరిలో ఉన్న అభ్యర్థి కిలివేటి సంజీవయ్యకు ట్రిపుల్ ధమాక అందిస్తామని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి అన్నారు. ఆయన మంగళవారం చిల్లకూరులోని ఆయన నివాసం వద్ద పలు ప్రాంతాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ ఫలాలు అందుకున్న లబ్ధిదారులందరూ ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి రాబోవు కాలంలో మరెన్నో సంక్షేమ పథకాలు అందుకోవడానికి ఎదురు చూస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ నెల 3, 4 తేదీల్లో తాళ్వాయిపాడు నుంచి చేపట్టే ఎన్నికల ప్రచారాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. పేదల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్రానికి సుపరిపాలన అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు ప్రిస్కిల్లా, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ మహేంద్రరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటరత్నం, నాయకులు హరిబాబురెడ్డి, లింగమనాయుడు, వినోద్‌కుమార్‌రెడ్డి, గురవయ్య, బాలు, శ్రీనివాసులు, వీరకుమార్, కుమారస్వామి, కృష్ణయ్య, బాలసుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఓటును అమ్ముకోవద్దు



పోస్టర్లను ఆవిష్కరిస్తున్న డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి

గూడూరు రూరల్ : మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటును అమ్ముకోవద్దని, మంచి నాయకుడిని ఎన్నుకుని ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని గూడూరు డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి తెలిపారు. ఆయన మంగళవారం గూడూరులోని టవర్‌క్లాక్ సెంటర్ వద్ద ఓటు అమ్ముకోవద్దంటూ జైభారత్ ఆధ్వర్యంలో రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జైభారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్ఞాసియోధ లోకనాథ్, నాయకులు శ్యాం సుందర్, నాగరాజు, ఉమా, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నృత్యం.. అద్భుతం

గూడూరు రూరల్ : కడపలోని యోగి వేమన వర్సిటీలో సోమవారం జరిగిన అంతర్జాతీయ నృత్య దినోత్సవ వేడుకల్లో గూడూరుకు చెందిన సాయి నృత్య బృంద అకాడమీ కళాకారిణులు అద్భుత ప్రదర్శన ఇచ్చారు. వారికి వీసీ చింత సుధాకర్ సర్టిఫికెట్లు అందజేశారు. భారతీయ నృత్య సంస్థాన్ డైరెక్టర్ నటరాజ కృష్ణమూర్తి, కోఆర్డినేటర్లు శ్రీనివాసులు, కరీముల్లాఖాన్ తదితరులు పాల్గొన్నారు.



సర్టిఫికెట్లు, జ్ఞాపికలతో కళాకారిణులను సత్కరిస్తున్న వీసీ చింత సుధాకర్